క్లుప్తంగా

25 నుంచి సర్పంచులకు శిక్షణ తరగతులు

శిరివెళ్ల: ఈ నెల 25వ తేదీ నుంచి రెండు రోజు ల పాటు గ్రామ పంచాయతీ సర్పంచులకు శిక్ష ణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివమల్లే రప్ప సోమవారం తెలిపారు. పంచా యతీ ఆదాయ వనరుల పెంపుపై శిక్షణ జరుగుతుంద న్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్ అసిస్టెంట్లు విధిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలన్నారు.

పంచాయతీ కార్యదర్శికి గాయాలు..
వనికినిదిన్నె గ్రామ పంచాయతీ కార్యదర్శి చిన్న చెన్నయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. సోమవారం గ్రామం నుంచి ఎంపీడీఓ కార్యాల యానికి మోటార్ సైకిల్‌పై వస్తుండంగా యర్ర గుంట్ల వద్ద అదుపు తప్పి కింద పడ్డాడు. గాయా లు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తర లించినట్లు ఈఓ ఆర్డీ శ్రీనివాసశర్మ తెలిపారు.

పీ-4 సర్వేపై సచివాలయ సిబ్బందికి శిక్షణ

నంద్యాల(అర్బన్): పీ-4 సర్వేపై 17 గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి ఈనెల 23, 24 తేదీల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీఓ సుగుణశ్రీ సోమవా రం తెలి పారు. మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో 23వ తేదీ పశుసం వర్ధక శాఖ, ఏఎన్ఎంలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులకు, 24న మత్స్యశాఖ, హార్టికల్చర్, పంచాయతీ కార్యదర్శులు, వీపీఏలు, వెటర్న రీ, సర్వే, వీఆర్‌ఓలకు శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 10.30 గంటలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందని, సిబ్బంది మొత్తం కార్య క్రమానికి హాజరు కావాలని సూచించారు.

వైద్యవిద్యలో రాణించాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వైద్యాధికారులు

గోస్పాడు: విద్యార్థులు వైద్యవిద్యలో రాణిం చాలని నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ అన్నారు. నంద్యాల మెడికల్ కళా శాలలో సోమవారం నూతన విద్యార్థుల సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్యవిద్య ఎంతో పవిత్రమైనదని చెప్పారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకుల పరిచయ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాళ్లు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్లు కళావతి, పలు వురు డాక్టర్లు, సిబ్బంది. పాల్గొన్నారు.

సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

ఉయ్యాలవాడ : ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని ఎంపీడీఓ ఉమామహేశ్వ రరావు, తహసీల్దార్ ప్రసాద్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరి షత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడం తో మట్టి మిద్దెలు కూలుతున్నాయన్నారు. మట్టి మిద్దెల్లో నివాసం ఉంటున్న గృహ యజమాను లను అప్రమత్తం చేయాలని పంచాయతీ కార్య దర్శులు, వీఆర్‌ఓలకు సూచించారు. క్షేత్రస్థా యిలో సమస్యలపై వచ్చిన వినతులను పరిష్కారం చేసి బాధితులకు న్యాయం చేస్తామని వారు స్పష్టం చేశారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు

శిరివెళ్ల: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యా నికి మేలని ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప అన్నారు. సోమవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలు, ఆకు కూరల స్టాల్ ఏర్పాటు చేశారు. వీటిని పరిశీలించి ఎంపీడీఓ మాట్లా డారు. మండలంలో ప్రయోగాత్మకంగా 5 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ జరుగుతుంద న్నారు. రసాయనిక ఎరువులతో కాకుండా సేం ద్రీయ ఎరువులతో ఆకు కూరలు, కూరగాయ లను పండిస్తున్నారన్నారు. రసానిక ఎరువులతో పండించిన ఉత్పత్తులు విష తుల్యంగా మారుతు న్నాయన్నారు. జబ్బులకు దారి తీస్తున్నాయ న్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శ్రీనివాసశర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

తొలగిన అపరిశుభ్రత


పిచ్చిమొక్కలు, కంపచెట్లు తొలగించిన దృశ్యం


గోస్పాడు: ప్రభుత్వ కార్యాలయాల వద్ద నెల కొన్న పిచ్చిమొక్కలను సచివాలయం అధికా రులు ఎట్టకేలకు తొలగించారు. ఎంతోకాలంగా ప్రభుత్వ కార్యాలయాలైన ఎంపీడీఓ, మండల హౌసింగ్ కార్యాలయాల మధ్య పిచ్చిమొక్కలు, కంపచెట్లు ఏపుగా పెరిగి ఉండటంతో అసౌకర్యం గా ఉండేది. పచ్చదనం, పరిశుభ్రత కోసమం టూ కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల మూడో శనివారం నిర్వ హిస్తోంది. దీంతో కార్యాలయాల వద్ద నెలకొన్న అపరిశుభ్రతపై నామమాత్రంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర అంటూ ఈనెల 21న సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో సచివాలయ అధికారులు స్పందించి కార్యలయాల వద్ద ఉన్న పిచ్చి మొక్కలు, కంపచెట్లు తొలగించారు. అక్కడి ప్రాంతాన్ని శుభ్రంగా తయారుచేసి ఇబ్బందులు తొలగించారు.


దొర్నిపాడులో శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకరణలో కన్యాకపరమేశ్వరి


రుద్రవరంలో పార్వతీ దేవి అలంకారంలో అమ్మవారు


ఇంజేడులో బాల త్రిపుర సుందరిగా అమ్మవారు


శిరివెళ్ల..బాలా త్రిపుర సుందరిదేవికి పూజలు చేస్తున్న దృశ్యం


ఆళ్లగడ్డలో రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు


గోస్పాడు మండలం పసురపాడు గ్రామంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

- ఊరూర శరన్నవరాత్రోత్సవాల శోభ
- ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవార్లు

దేవీ..నమోస్తుతే!

నంద్యాల(వ్యవసాయం): దసరా శరన్నవరాత్రోత్స వాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పలు ఆలయాల్లో ఉదయం నుం చే ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. నంద్యాల పట్టణంలోని శ్రీకాళికాంబ దేవస్థానంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించి పత్తితో తయారు చేసిన ఆభరణాలతో అలంకరిం చారు. మహామంగళ హారతులు, రాహుకాల పూజలు నిర్వహించారు. అలాగే స్థానిక బాలాజీ కాంప్లెక్స్‌లోని శ్రీకొట్టె సుబ్బమ్మ కల్యాణ మండపంలో అమ్మవారిని కంచికామాక్షిదేవిగా, సంజీవనగర్ రామాలయంలో శ్రీభగవత్‌సేవా సమాజ్ ఆధ్వర్యంలో శ్రీశైల పుత్రికగా, శ్రీబ్రహ్మనందీశ్వరస్వామి దేవస్థానంలో శ్రీశైలపుత్రిక, శ్రీబాలాత్రిపుర సుందరిగా అలంకరించారు. అనం తరం శ్రీకామేశ్వరదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక తెలుగు పేటలోని శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో దుర్గాదేవి విగ్రహాన్ని నెలకొల్పి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి సామూహిక కుంకుమార్చనలు, దేవి పారాయణం, సహస్ర నామాలు నిర్వహించారు. స్థానిక జగజ్జననీ నగర్‌లోని శ్రీజగజ్జననీ దేవాలయం లో నవరాత్రుల్లో భాగంగా మొదటిరోజు అమ్మవారి మాలాధారణ నిర్వహించారు. విశ్వనగర్‌లోని సాయి బాబా ఆలయంలో దుర్గాదేవి విగ్రహాన్ని శ్రీబాలాత్రి పుర సుందరిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పిం చారు. కల్పనా సెంటర్‌లోని కాశిరెడ్డినాయన ఆశ్రమం లో ఉదయమే అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కలశస్థాపన, స్వామి వారికి అభిషేకాలు నిర్వహిం చారు. ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న నిమిషాంబదేవి ఆలయంలో ఆర్యక్షత్రియ చిత్తారి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


శిరివెళ్ల.. కలశస్థాపనలో భక్తులు

ఆళ్లగడ్డ: విజయదశమి వేడుకల సందర్భంగ శ్రీ వాసవీ మాత అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా శర న్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ముందుగా గోపూజ నిర్వహించి అనం తరం గంగాజలాన్ని తీసుకువచ్చి వేదపండితుల వేద మంత్రోచ్చారణల మధ్య కలశ స్థాపన, స్వస్తి పుణ్యాహ వచనం అనంతరం గణపతి పూజ నిర్వహించి ఉత్సవా లను ప్రారంభించారు.


జగజ్జననీ ఆలయంలో మాలాధారణలో భక్తులు

శిరివెళ్ల: మండలంలోని శిరివెళ్ల, యర్రగుంట్ల, మహ దేవపురం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయాలు, వీరారెడ్డి పల్లెలోని ఆలయాలల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. స్థానిక అమ్మవారి శాలలో మొదటి రోజున బాలా సుందరిదేవి అలంకారంలో అమ్మవారు భక్తు లకు దర్శన మిచ్చారు.

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడులో వెల సిన శ్రీమత్కన్యకాపరమేశ్వరీ దేవి శరన్నవరాత్రి ఉత్స వాలల్లో భాగంగా మొదటిరోజు సోమవారం రాజరాజే శ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచచ్చారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని పల్లకీపై ఊరేగిం చారు. ఈ దేవీ నవరాత్రుల మహోత్సవ పురోహిత కార్యక్రమాలు వేద పండితులు బ్రహ్మశ్రీ నంద్యాల మురళీకృష్ణ శర్మ, బ్రహ్మశ్రీలు ఇలపావనం రాజేష్‌శర్మ, దారి వేముల సుబ్రమణ్య శర్మ బృందం నిర్వహించిం ది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ముడియం నరసిం హారావు, కోశాధికారి మధవ నరసింహయ్య తది తరులు పాలల్గొన్నారు.


నంద్యాలలో ప్రత్యేక అలంకరణలో శ్రీకాళికాంబాదేవి

ఉయ్యాలవాడ : ఇంజేడు గ్రామంలో చౌడేశ్వరి మాత బాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం తొలి రోజు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

దొర్నిపాడు: మండలకేంద్రంలో కన్యాకాపరమవేశ్వరి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

రుద్రవరం: స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో సోమవారం అమ్మ వారిని పార్వతీదేవీగా అలంకరిం చారు. దసరా ఉత్సవాల సందర్భంగా ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు చోళవేటి సూర్యనారాయణ ఆధ్వర్యం లో అర్చకులు మొదటిరోజు అమ్మవారిని పార్వతీ దేవీగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.


నంద్యాల బాలాజీ కల్యాణ మండపంలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీకంచికామాక్షీదేవి

గోస్పాడు: మండలంలోని పసుర పాడు గ్రామంలో దుర్గమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారికి వేద పండితుడు సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు.

నంద్యాల(అర్బన్): నంద్యాల పట్టణంలోని స్థానిక గిరినాథ్ సెంటర్‌లో అమ్మవారు బాలాత్రిపుర సుం దరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీకనకదుర్గ ఫ్రెండ్స్ సహకారంతో కందాల వేణుగోపాల్, ఆరవేటి రవికుమార్, ప్రసాద్, మస్తాన్‌రెడ్డి పర్యవేక్షణలో మొదటి రోజు భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

కనీస వేతనాల చెల్లింపులో సర్కారు విఫలం

నంద్యాల(న్యూటౌన్): ఎన్నికల హామీ మేరకు ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడంలో సర్కారు విఫలమైందని సీఐటీయూ అనుబంధ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధన లక్ష్మి అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని నేషనల్ పీజీ కళాశాలలో ఏపీ ఆశా వర్కర్స్ యూని యన్ జిల్లా రెండో మహాసభకు నంద్యాల జిల్లా అధ్య క్షురాలు నాగమణి అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధనలక్ష్మి, రమణ కుమారి మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఏర్పడి 20 ఏళ్లు అవుతున్నా ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదని, కనీస వేతనాలు కూడా చెల్లించడం లేద న్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.3500 పారితోషి కంతో ఎలా బతకాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి ప్రభుత్వం ఆశా వర్కర్లకు వేత నాలు పెంచుతామని ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ స్కీం వర్కర్ల బతుకులు దుర్భరంగా మారుతున్నా యన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాల పెంపు లేదన్నారు. అలాగే ఆశాల నియామకాల్లో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం 38 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, ఆశా వర్కర్స్ యూని యన్ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ధనలక్ష్మి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

ఆళ్లగడ్డ: స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకా యిలు వెంటనే విడుదల చేయాలని ప్రిన్సిపాల్ శ్రీని వాసరెడ్డి డిమాండ్ చేశారు. 16 నెలలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల నిధులు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు డిగ్రీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బంద్ ప్రకటించి నిరసన తెలిపారు. కేవీ సుబ్బారెడ్డి కళాశాల ఆవరణ నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయక పోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెం డింగ్ నిధులు విడుదల చేయాలని విద్యార్థులు కోరారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


ఆళ్లగడ్డలో ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

చాగలమర్రి: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ స్థానిక వాసవి డిగ్రీ కళాశాల అధ్యాపకులు, యాజమాన్యం సోమవారం కళాశాల బంద్ పాటించారు. ఇప్పటి వరకు 7 విడతల ఫీజు బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో కళా శాల కరస్పాండెంట్ బడిగెంచల రఘురాం, కార్యదర్శి బొద్దు పుల్లారెడ్డి, ప్రిన్సిపాల్ షాబుద్దీన్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు, ఐఆర్ ప్రకటించాలి

నంద్యాల(న్యూటౌన్): పెండింగ్‌లో ఉన్న డీఏలు, ఐఆర్ ప్రకటించాలని పీఆర్‌టీయూ నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామపక్కీరెడ్డి, సయ్యద్‌చాంద్ బాషా అన్నారు. సోమవారం స్థానిక పీఆర్టీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదని అన్నారు. 4 డీఏలు పెం డింగ్‌లో ఉన్నాయని తక్షణమే ప్రకటించాలని డిమాం డ్ చేశారు. 2018 నుంచి పెండింగ్ డీఏ బకాయిలు చెల్లించాలన్నారు. డీఎస్సీ 2003 వారికి మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేసి, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కృష్ణారావు, గోపాల్ రెడ్డి, విజయ్ రావు, నూర్ మొహ మ్మద్, హుస్సేన్ సాహెబ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇస్మాయిల్, బాపూజీ నాయక్ పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): పెండింగ్‌లో ఉన్న డీఏలను బకా యిలతో సహా వెంటనే చెల్లించాలని ఏపీఎస్పీఈ జేఏసీ జిల్లా నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కృపవరం డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ రాజకుమారికి అందజేశారు. వారు మాట్లాడుతూ ఔట్‌సోర్సి ంగ్, కాంట్రాక్ట్ ఉద్యోగు లను రెగ్యులర్ చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. విద్యుత్ ఉద్యోగులకు, పెన్షనర్లకు పూర్తి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు. జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులను క్రమబద్ధీకరించాల ని, పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే అమలు పరచాలన్నారు. కార్యక్రమంలో ఏఈలు రామయ్య, రవికుమార్‌తో పాటు ఉద్యో గులు, కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేఏసీ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి

ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ

నంద్యాల(న్యూటౌన్): అంతర్జాతీయ ఫెన్సింగ్ క్రీడల్లో నంద్యాల క్రీడాకారిణి పబ్బతి చిన్మయి శ్రేయ సత్తాచాటారు. ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఉత్తరఖాండ్‌లో జాతీయ అం డర్-17 ఫెన్సింగ్ పోటీలు జరిగాయి. ఇందులో చిన్మయి శ్రేయ సత్తా చాటి విజేతగా నిలిచారు. అలాగే ఏషియన్ ఫెన్సింగ్ పోటీల్లో కూడా అత్యంత ప్రతిభ కనబరిచి 26వ ర్యాంకు సాధించారు. ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బింగుమల్ల శ్యాం సుందర్‌గుప్త, చంద్రశేఖర్, శ్రీనివాస దత్తాత్రేయ శేఖర్, ఫిరోజ్, కోచ్ లక్ష్మణ్‌లు చిన్మయి శ్రేయను శాలువాలతో సన్మానించి అభినందించారు.


క్రీడాకారిణిని శాలువాతో సన్మానిస్తున్న దృశ్యం

రుద్రవరం తహసీల్దారుగా ఆల్‌ఫ్రెడ్

రుద్రవరం: రుద్రవరం తహసీల్దారుగా ఆల్‌ఫ్రెడ్ సోమవారం బాధ్యతలు చేపట్టా రు. గతంలో ఇక్కడ తహసీల్దారుగా విధులు నిర్వహించిన మల్లికార్జునరావు ఆగస్టు 31న పదవీ విరమణ పొందారు. నాటి నుంచి డిప్యూటీ తహసీ ల్దారుగా ఉన్న చంద్రశేఖర్ అదనపు బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుత ఉన్నతాధికారులు రెగ్యులర్ తహసీల్దారుగా ఆల్‌ఫ్రెడ్‌ను నియమిం చడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సం దర్భంగా రెవెన్యూ సిబ్బంది అందరు కలిసి ఆయనను శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

నివాళి

నంద్యాల(న్యూటౌన్): సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి తిక్కన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమవారం నంద్యాల పట్టణంలోని జార్జి రెడ్డి కార్యాలయంలో ఈకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, వినయ్, యుగంధర్, కృష్ణ, రసూల్, మహమ్మద్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై హర్షం

నంద్యాల(వ్యవసాయం): ప్రధాన మంత్రి నరేం ద్రమోదీ తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 తగ్గింపు నిర్ణయంపై నంద్యాల బీజేపీ నాయకులు అభిరుచి మధు, డాక్టర్ ఇంటి ఆదినారాయణ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక వివేకానంద ఆడి టోరియంలో వ్యాపారులు, వైద్యులు, ఆడిటర్లు, డాక్టర్లు, తదితరులకు మేధావులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇరువురికి జరిమానా

రుద్రవరం: మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ఇరువురికి జరిమానా విధించినట్లు ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని టి.లింగందిన్నెకు చెందిన నాగేషు, ఆర్ నాగులవరానికి చెందిన మునిస్వామి అనే ఇరువురు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టు బడ్డారు. వారిని ఆళ్లగడ్డ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.10వే ల జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

రోగులకు అల్పాహారం పంపిణీ

గోస్పాడు: నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సోమవారం ఇన్నర్‌వీల్ క్లబ్ సహ కారంతో రోగులు, వారి బంధువులకు అల్పా హారం అందజేశారు. ఆ క్లబ్ అధ్యక్షురాలు మల్లేశ్వరి మాట్లాడుతూ ఫ్రెండ్స్ సేవా సంస్థ సహాయం కోరగా తన వంతు సహకారం అందిం చినట్లు తెలిపారు. రోగులకు సేవ చేసే భాగ్యం కలగడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు.

ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఆళ్లగడ్డ: దసరా సందర్భంగా ప్రభుత్వం సెల వులు ప్రకటించినప్పటికీ కొన్ని ప్రైవేటు పాఠ శాలలు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయ కులు డిమాండ్ చేశారు. సోమవారం ఎంఈఓ శోభావివేకవతిని కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలవు దినాల్లో కూడా విద్యార్థులను రప్పిం చడం ద్వారా విద్యార్థులతో పాటు తల్లిదం డ్రులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ లతీఫ్, అజయ్, విగ్నే ష్, ఠాగూర్ పాల్గొన్నారు.

ఎనిమిది గంటల పని విధానాన్నే కొనసాగించాలి

నంద్యాల(న్యూటౌన్): ఎనిమిది గంటల పని విధా నాన్నే కొనసాగించాలని సీఐటీయూ ఏపీ ఆశావ ర్కర్ల యూనియన్ రాష్ట్రకార్యదర్శి ధనలక్ష్మీ అన్నారు. పని గంటల పెంపును నిరసిస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. కార్మిక చట్టా లను కాలరాసిన చరిత్ర కూడా వారిదేనన్నారు. సీఐ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ రాష్ట్రం లోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు కార్మికులకు కనీస వేతనాలు ఇస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చాక మోసం చేశార న్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, ఉపాధ్యక్షుడు తోటమద్దులు, మహిళా నాయకురాళ్లు రమణకుమారి, నాగమణి, శివమ్మ, షమీమ్, జయలాన్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

రుద్రవరం: మండల పరిధిలోని నర్సాపురం పీహెచ్‌సీ వద్ద సోమవారం వైద్యాధికారులు బాబు, జయలక్ష్మి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పలు వ్యాధులతో వచ్చిన 165 మంది మహి ళలు, 36 మంది పురుషులకు వైద్య పరీక్షలు నిర్వహిం చి తగిన మందులు అందజేశారు. వైద్య శిబిరాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సుదర్శన్‌బాబు తనిఖీ చేసి గర్భిణులకు ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఉయ్యాలవాడ: మండలంలోని మాయలూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 221 మం ది మహిళలు, కిశోర బాలికలు, క్యాన్సర్, మధుమేహం , పలు రకాల వైద్య పరీక్షలు చేసి అవసరమై న మం దులు పంపిణీ చేశారు. అలాగే స్త్రీ వైద్య నిపుణురాలు క్రిష్ణకుమారి గర్భిణులకు బీపీ, రక్త హీనత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధి కారి రాబర్ట్ కెనడి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


మహిళకు ఎంసీహెచ్ కార్డు అందజేస్తున్న వైద్యాధికారి

నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలి

నంద్యాల: స్వర్ణాంధ్ర -2047లో భాగంగా నియోజ కవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యాక్షన్‌ప్లాన్‌పై వివిధ శాఖల అధికారులు, యంగ్ ప్రొఫెషనల్ జీఎస్‌డ బ్ల్యూఎస్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఉన్న వన రులను సద్వినియోగం చేసుకొని జిల్లాను అభివృ ద్ధిలో ముందు నిలపాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీపీఓ, డీఆర్‌డీఏ ఏపీడీ, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

మొక్కజొన్న రైతుల గోడు పట్టదా?

రుద్రవరం: కూటమి సర్కారుకు మొక్కజొన్న రైతుల గోడు పట్టడం లేదని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు మండిపడ్డారు. మండల కేంద్రం రుద్రవరంలో మొక్కజొన్నల కొను గోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు క్వింటా రూ.2400 ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పలు గ్రామాల్లో ఇటీ వల మొక్కజొన్న కోతలు జరిగాయి. దిగుబడిని విక్రయించేందుకు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ఇళ్ల ముందు, కల్లాల్లో ఆరబోశారు. వాటిని మండల కమిటీతో వెళ్లి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఒక్కో ఎకరానికి దాదాపు రూ. 35వేలు పెట్టుబడులు పెట్టి పంట పండిస్తే కోత దశలో వర్షాలు పడ్డాయన్నారు. దీంతో పంటలు దెబ్బతిని దిగుబడులు తగ్గిపోతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల కమిటీ అధ్య క్షులు గుర్రెడ్డి, సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా పాల్గొన్నారు.


మొక్కజొన్న దిగుబడిని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

పారదర్శకంగా ఓటర్ల జాబితా

ఉయ్యాలవాడ : ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ ప్రసాద్‌బాబు తెలిపారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బీఎ ల్‌ఓలు, మహిళా పోలీసులతో నిర్వ హించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022, 2025 సంవత్సరాలకు సంబంధించి ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను క్షుణ్ణంగా పరిశీలన కార్య క్రమాన్ని చేపట్టాలన్నారు. పేర్లు మార్పులు, చిరునామా, ఫొటోలు ఏవైనా తేడాలు వుంటే సరి చేయాలన్నారు. ఏదైనా తమకు అనుమానాలు ఉం టే ఎంపీడీఓ, తహసీల్దార్ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.


బీఎల్‌ఓల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్